




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM


## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు




THURSDAY 14 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 139 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 14 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 139 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


### తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు

# రెడ్ అలర్ట్

**రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**
**వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**



**హైదరాబాద్,ఆగస్ట్13:**
తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్- మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.



### తెలంగాణ పట్ల

# కేంద్రం వివక్ష

**అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి**
**కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం**



**హైదరాబాద్,ఆగస్ట్13**
తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు- , రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు**
**కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు**
**గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్**
**తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా**




న్యూఢిల్లీ,ఆగస్ట్13:
సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా

### భారీ వర్షాల నేపథ్యంలో

# బయటకు రావద్దు

**నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక**

హైదరాబాద్,ఆగస్ట్13:
భారీ వర్షాలు కురుస్తాయంటూ వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అవసరమైతే తప్ప.. బయటకు రావద్దని హైదరాబాద్ నగర ప్రజలకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. బుధవారం సాయంత్రం నుంచి శుక్రవారం ఉదయం వరకు భారీ వర్షాలు కురవనున్నాయంటూ వాతావరణ శాఖ తెలిపిందని.. దీంతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆయన సూచించారు. బుధవారం హైదరాబాద్‌లో రంగనాథ్ మాట్లాడుతూ.. ఎంతటి విపత్తు




## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

**మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం**
**మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు**



# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

**600 కోట్ల గుడ్ల అవినీతిపై ఆధారాలు చూపగలరా**
**టెండర్ ప్రక్రియపూర్తి కాకుండానే మాట్లాడితే ఎలా**
**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై మండిపడ్డ అడ్లూరి**

జగిత్యాల,ఆగస్ట్13:
గురుకులాలకు కోడిగుడ్ల సరఫరా చేసేందుకు జరిగిన టెండర్లలో రూ.600 కోట్ల అవినీతి జరిగిందంటూ బిఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మండిపడ్డారు. జగిత్యాల మెడికల్ కళాశాల అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ..కోడిగుడ్ల సరఫరాకు సంబంధించి టెండర్ పక్రియ జరుగుతోందని, టెండర్ పక్రియలో ఉండగా రూ.600 కోట్ల అవినీతి ఎలా జరిగిందో స్పష్టం చేయాలని నిలదీశారు. ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక మాట్లాడితే సహించేది లేదన్నారు. గురుకులాల కార్యదర్శిగా పనిచేసిన ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ
రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

ఇస్లామాబాద్,ఆగస్ట్13( సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్న ప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల
ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి.
ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్ధతి మారాలి.

# అత్యవసర సేవలకు సిద్ధంగా ఉండాలి

### భారీ వర్షాల నేపథ్యంలో మంత్రి దామోదర ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్13: రాష్ట్రానికి 3 రోజుల పాటు భారీ వర్ష సూచన ఉన్నందున ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. ఈ మేరకు బుధవారం ఉదయం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి టెలీకాన్ఫరన్స్ నిర్వహించారు. హాస్పిటళ్ల సూపరింటెండెంట్లు, ఆర్ఎంవోలు, మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది ఈ మూడు రోజులు కచ్చితంగా హాస్పిటల్స్‌లోనే ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు- చేసుకోవాలన్నారు. అందరి సెలవులు రద్దు చేయాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు, గర్భిణులకు తక్షణమే వైద్య సేవలు అందించాలని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్టిమే-టె-డ్ డెలివరీ డేట్ దగ్గరగా ఉన్న గర్భిణులను హాస్పిటల్స్‌లోని బర్త్ వెయిటింగ్ రూమ్స్‌కు తరలించి సేవలందించాలన్నారు. అంబులెన్స్‌లు, 102 వాహనాలు అన్నీ సిద్ధంగా
ఉంచుకోవాలని, ఎక్కడ ఎమర్జెన్సీ ఉన్నా తక్షణమే వెళ్లి పేషెంట్‌ను తరలించేలా డ్రైవర్లు, ఈఎంటీ-లను 24 గంటలు అందుబాటు-లో ఉంచుకోవాలన్నారు. హాస్పిటళ్లలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, పవర్ కట్ అయిన మరుక్షణమే జనరేటర్స్ ప్రారంభించి రోగులకు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఎలక్ట్రీష్రియన్లను 24 గంటలు హాస్పిటల్‌లో అందుబాటులో ఉంచుకోవా లన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో హాస్పిటల్స్ లోపలికి నీరు చేరకుండా, నిల్వ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులంతా ఈ మూడు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.



# ప్రతికూల వాతావరణ పరిస్థితులు

### శంషాబాద్‌కురావాల్సిన ఐదు విమానాల దారిమళ్లింపు

హైదరాబాద్,ఆగస్ట్13: శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావలసిన ఐదు విమానాలను అధికారులు దారిమళ్లించారు. పలు ప్రాంతాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు రావాల్సిన మూడు విమానాలను విజయవాడకు మళ్ళించిన అధికారులు.. మరో రెండు విమానాలను తిరుపతి, బెంగళూరుకు మళ్ళించారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో వాతావరణం అనుకూలించకపోవడంతో దారి మళ్లించినట్లు- తెలిపారు.
బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే భారీ వర్షాలు కురుస్తున్నాయి. గత మూడు రోజులుగా తెలంగాణతో పాటు- ఏపీలో పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ప్రధాన
రహదారులు చెరువుల్లా తలపిస్తున్నాయి.తెలంగాణ, ఏపీల్లో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. చెరువులు, కుంటలు ఉప్పొంగి పొర్లుతున్నాయి. రానున్న మూడు రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి , ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్ , యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రెడ్ అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.



# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

నాగార్జునసాగర్,ఆగస్ట్13: నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

### భారీ వర్షాల నేపథ్యంలో

# బయటకు రావద్దు

ఎదురైనా.. వాటిని ఎదుర్కొనేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, జలమండలి, విద్యుత్ అధికారుల సమన్వయం
తో పని చేస్తున్నామని ఆయన వివరించారు. అలాగే లోతట్టు- ప్రాంతాల్లో భారీగా వరద నీరు వస్తే.. ప్రజలను రక్షించేందుకు బోట్స్‌తో సహా అన్నింటిని సిద్ధం చేశామని చెప్పారు. అయితే రాత్రి సమయంలో వర్షపాతం అధికంగా నమోదయ్యే అవకాశాలు ఉండడంతో.. రాత్రి నుంచి హైడ్రా బృందాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. నాలాల కబ్జాల కారణంగానే రహదారులపైకి భారీగా వరద నీరు వస్తుందని ఆయన తెలిపారు. ఇక ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో దాదాపు 400కి పైగా వాటర్ లాగింగ్ పాయింట్స్ ఉన్నాయన్నారు. అలాగే మేజర్ వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ఇప్పటికే సిబ్బంది ఉన్నారన్నారు. ఒక వేళ భారీ వర్షాలు కురిస్తే.. సహాయక చర్యల్లో పాల్గొనాలని యువతకి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు.

# తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.


# గురుకులాలపై ఇంత దిగజారుడు విమర్శలా

తన పదవికి రాజీనామా చేసి బిఎస్‌పి నేతగా గురుకులాల విషయంలో, పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఎన్ని విమర్శలు చేశారో గుర్తుచేసుకోవాలని హితవు పలికారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్కరోజైనా కెసిఆర్, మంత్రులు గురుకులాలకు వెళ్లి విద్యార్థుల కష్ట సుఖాలను తెలుసుకునే ప్రయత్నం చేశారా, వారితో కలిసి ఏనాడైనా భోజనం చేశారా అని నిలదీశారు. గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజన్ ఎందుకు అవుతుందనే విషయంపై లోతుగా విచారణ చేపట్టి అల్యూమినియం పాత్రల వల్లే జరుగుతుందని గుర్తించామని అన్నారు. వాటి స్థానంలో రూ.7 కోట్లు- వెచ్చించి స్టీల్ వంట పాత్రలను అందించామని అన్నారు. గురుకులాలకు గత ప్రభుత్వం బకాయి పడ్డ రూ.400 కోట్లు- తమ ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. బకాయి లేనివి లేకుండా చేసేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గురుకులాల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు- వివరించారు. జిఓ 17 గురించి పూర్తి అవగాహన లేని ప్రవీణ్‌కుమార్ అవినీతి జరిగిందంటూ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం వేస్తోందని అన్నారు. ఆయనతో మాట్లాడించిన వారు కూడా వాస్తవాలు తెలుసుకోవాలని చురకలంటించారు. ఎస్సి, ఎస్టి, బిసి,మైనారిటీ- విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యనందించాలనే గొప్ప సంకల్పంతో తమ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇంటిగ్రేటేడ్ స్కూల్‌ను మంజూరు చేసిందని అన్నారు. రూ.200 కోట్లతో 25 ఎకరాల స్థలంలో అన్ని హంగులతో కూడిన భవనాన్ని నిర్మించేందుకు -టె-ండర్ పక్రియ చేపడుతున్నట్లు- తెలిపారు. తమది సంక్షేమ ప్రభుత్వమని, సంక్షేమ శాఖ మంత్రిగా గురుకులాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు- పేర్కొన్నారు. ఈ సమావేశంలో జగిత్యాల ఎంఎల్ఎ డాక్టర్ సంజయ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు గాజెంగి నందయ్య, ఒరుగల శ్రీనివాస్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

# కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

### తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన

న్యూఢిల్లీ,ఆగస్ట్13: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా
పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /13 ఆగస్టు / అక్షరం న్యూస్ :**
విద్యార్థులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండే వాతావరణం కల్పించడం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బూర్గంపాడు మండలం లోని తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల మరియు వసతి గృహమును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వస్తే గృహంలో గదులు తనిఖీ చేసి, గదుల పరిశుభ్రత, గాలి ప్రసరణ, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సదుపాయాలు వంటి మౌలిక వసతులు పరిశీలించారు. అనంతరం వంటగది, భోజనశాల, మరుగుదొడ్లు పరిశీలించి వాటి పరిశుభ్రతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థినిలతో మమేకమై మాట్లాడుతూ మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? వంటి ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు భోజనశాలలో విద్యార్థులకు వడ్డించటానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన సరఫరా విధానం, పరిశుభ్రత ప్రమాణాలను స్వయంగా పరిశీలించారు. భోజనం సరఫరాలో లోపాలు లేకుండా చూడాలని, పోషక విలువలతో కూడిన ఆహారమే అందించాలని వంట సిబ్బందికి సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినిలకు నాణ్యమైన విద్యతోపాటు సరైన సదుపాయాలు శుభ్రమైన వసతి, పోషకాహారంతో కూడిన భోజనం అందించడం ద్వారా మాత్రమే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని అన్నారు.అలాగే పాఠశాల ప్రాంగణంలో మునగ, కరివేపాకు, నిమ్మ గడ్డి వంటి ఉపయోగకరమైన మొక్కలను నాటించి, వాటిని విద్యార్థినులు స్వయంగా సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు.

ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యువెలరీ షాప్ యజమానులు తమ దుకాణాలు మరియు పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేసుకోవాలి

**జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి వారికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.**
**తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / ఆగస్టు 13 / అక్షరం న్యూస్ -:**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో బుధవారం సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఐ ఏం ఏ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వారికి పలు సూచనలు చేశారు. బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో మరియు పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని, ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వ్యాపారస్తులు దొంగతనాలు జరగకుండా అరికట్టడానికి పోలీసు వారు సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి, వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు. తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా మరియు పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు.దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే సీఐటీయూ ధ్యేయం.

**బేకరీ మాస్టర్ , హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక.**
**సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు భూక్య రమేష్.**



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 13/ అక్షరం న్యూస్ -:**
కార్మికుల సంక్షేమం కోసం వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం సిఐటియు మాత్రమేనని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. కార్మికులు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యల మీద వాటి పరిష్కారం కోసం పోరాటం చేస్తూ ఒకవైపు కార్మిక యజమానులకు వ్యతిరేకంగా, మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల మీద నిరంతరం శ్రామిక వర్గ విముక్తి కోసం వారి సంక్షేమం కోసం పోరాటం చేస్తున్న అతి పెద్ద కార్మిక సంఘం సిఐటియు అనీ ఆయన అన్నారు. సిఐటియు సంఘం ఐక్యత పోరాటం నినాదంతో క్రమశిక్షణయుతమైన కార్మిక వర్గాన్ని చైతన్యం కల్పిస్తున్నామని అన్నారు . దేశ స్వాతంత్రం కోసం అనేకమంది కార్మిక నాయకులు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన చరిత్ర కార్మిక నాయకులకు ఉందని తెలిపారు. సీఐటీయూ మంచి కమిటీ భవన్లో బేకరీ మాస్టర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు సందర్భంగా పాల్గొని ప్రసంగించారు. దేశవ్యాప్తంగా కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపై ఛాలెంజ్ గా పనిచేస్తూ కార్మిక వర్గానికి దిక్సూచిగా సిఐటియు నిలుస్తుందని ఆయన అన్నారు. కార్మికులంతా సిఐటియు సంఘంలో చేరి మానవాళిని విముక్తి చేసే దానికోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో బేకరీ యూనియన్ నాయకులు సత్తి కుమార్, శేఖర్, పాషా,రఫీ భాష బాలకృష్ణ ముజాహిద్ హరి తదితరులు పాల్గొన్నారు .

## ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ 73 వ పుట్టినరోజు ను ఘనంగా నిర్వహించిన ఎం.డి రజాక్ .

**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / ఆగస్టు 13 / అక్షరం న్యూస్ -**
ది.13/08/2025 బుధవారం రోజున ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ 73 వ పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జే వి ఆర్ ఓ సి.పి, కిష్టారం ఓ సి పి, మైన్స్, ఓపెన్ కాస్ట్, మరియు డిపార్ట్మెంట్స్ లలో కేక్ కటింగ్ చేయడం, చెట్లు నాటడం, గుడిలో అర్చన (పూజ) కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది. అలాగే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధాశ్రమ, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ సింగరేణిలో ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమాన్యంతో మాట్లాడి ఎన్నో హక్కులను సాధించ డం జరిగింది అని రానున్న రోజులలో మరిన్ని పదవులు అధిరోహించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుతూ, వారికి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా హార్దిక శుభాకాంక్ష లు తెలియజేయడమైనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబర్రావు, చిన్ని, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు, గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య,ఎం.డి సత్తార్ పాష, సకినాల సమ్మయ్య, పోశం.శ్రీని వాస్, ఎం.కొమురయ్య, జానీపాష, జల్లి కిరణ్, సురేందర్, రాజశేఖర్, ఘన్ శ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్,మోహన్, రహీం,ప్రసాద్, వేణుగోపాల్, రవీందర్ కొప్పుల కుమార్, ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరు లు, తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు



**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**
పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం ఏన్కూరు, తల్లాడ మండలాల తహసిల్దార్ కార్యాలయాలు, ఏన్కూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో డైనింగ్ హాలు, కిచెన్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీల సందర్భంగా తహసీల్దార్లు సిహెచ్. శేషగిరిరావు, వి. సురేష్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి.



**అనుదీప్ దురిశెట్టి**
**ఆకస్మిక వరదల సమయంలో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం**
**అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**
**తిరుమలాయపాలెం మండలంలోని రాకాసి తండా వద్ద ఆకేరు నది వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**
రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో సంబంధిత అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

వర్షాల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఆజ్మీరతండా శివారు, రాకాసితండా సమీపంలోని ఆకేరు నది పై నిర్మించిన అక్విడెక్ట్ బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటి క్రమమట్టం లెవల్ లను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారీ వర్షాలకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, అధికంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లా లోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ జిల్లాలు వరంగల్, మహబూబాబాద్ లోని అధికారులతో సమన్వయం చేసుకుంటూ వరదను అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్.డిఆర్ఎఫ్, ఎన్.డిఆర్ఎఫ్. బృందాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గత సంవత్సరం ఖమ్మంలో మనకు ఎదురైన ఇబ్బందులు మరొకసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు కలెక్టర్ స్పష్టంగా తెలిపారు. వర్షాల సమయం కాబట్టి రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని సూచించారు. అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఉధృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇరిగేషన్ డీఈ రమేష్ రెడ్డి, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**భద్రాచలం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**
రానున్న 72 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సూచించారు. వాగులు, వంకలు,చెరువులు పొంగే అవకాశం ఉన్నందున చేపలు పట్టడం, ఈత కోసం లేదా దాటడం వంటి పనులు చేయరాదని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వరదలు సంభవించే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలకు సమాచారం అందించాలని అధికారులకు ఆదేశించారు. నదులు, కాలువలు, కల్వర్టుల వద్ద నీటికి దగ్గరగా వెళ్లకూడదని, ప్రమాదకర ప్రదేశాలను దాటేందుకు ప్రయత్నించరాదని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో పారిశుద్ధ్యం కాపాడి వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉండాలని, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా కు ఆటంకం కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. ఆసుపత్రులలో అత్యవసర సేవలకు ఆటంకం రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి పనులు చేపట్టాలి

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల**

**నెల రోజులలో డొంక రోడ్లు పూర్తి స్థాయిలో మంజూరు**

**గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**పోడు భూములలో గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి**

**రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**

అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో అవసరమైన డొంక రోడ్లను నెల రోజుల్లో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో, వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు, తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణకు ఎవరు పాల్పడటానికి వీలు లేదని అన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. రఘునాథపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు. 3 నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు. అడవుల నరికి వేతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2 కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 3 నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటిడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, భద్రాచలం ఐటీడీఏ పీఓ బి. రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల ని సందర్శించిన జిసిసి చైర్మన్





**భద్రాచలం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**

భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సిఓఈ) కళాశాలను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి సందర్శించారు. తొలుత భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సిఓఈ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలబై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపాల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంతమంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఆగస్టు 27 నుంచి గణేష్ ఉత్సవాలు**

**విగ్రహాల ఏర్పాటు సమాచారం తప్పని సరిగా అందించాలి**

**గణేష్ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం తదితర అంశాలపై ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్**






**ఖమ్మం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఆర్.ఓ. పద్మశ్రీ లతో కలిసి బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు గణేష్ ఉత్సవాలు ఈ సంవత్సరం జరుగనున్నాయని, ఆ రోజులలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా అందరూ గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. గణేష్ మండపాలకు ప్రభుత్వం విద్యుత్ సరఫరా చేస్తుందని, జియో కో-ఆర్డినేట్స్ తో సహా మండపాల వివరాలు అందించాలని అన్నారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం పాయింట్ల వద్ద పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్లను, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో పెట్టుకోవాలని, త్రాగునీటి సరఫరా, లైటింగ్, బ్యారికేడ్ల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్ వంటి సదుపాయాలను కల్పించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో అవసరమైన మేర క్రేన్లు, గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని అన్నారు. నిమజ్జనం వద్ద అగ్ని ప్రమాదాలను నివారించేందుకు అగ్ని మాపక వాహనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నిమజ్జనం జరిగే రోజు లిక్కర్ షాప్ లు మూసి వేయాలని అన్నారు. జిల్లాలోని డిఎల్.పిఓ లు, ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులకు వినాయక నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ప్రత్యేక పారిశుద్ధ్య చర్యల గురించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా అందరూ సహకరించి పండుగ వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించేలా చూడాలని అదనపు కలెక్టర్ అన్నారు. గత ఏడాది మట్టి విగ్రహాలను ప్రోత్సహించిన విధానం ఈ సంవత్సరం కూడా కొనసాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వైటిసిలో డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఐటిడిఏ పిఓ




**భద్రాచలం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**

డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటున్న యువకులు డ్రంక్ అండ్ డ్రైవ్ కి దూరంగా ఉండి శిక్షకులు డ్రైవింగ్ లో నేర్పించే మెలకువలు శ్రద్ధగా విని ఎటువంటి సంకోచం, భయాలు లేకుండా డ్రైవింగ్ నేర్చుకున్న వారికి శిక్షణ అనంతరం డ్రైవింగ్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువకులకు సూచించారు. బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటిసిలో డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటున్న యువకుల శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుణ్ మోటర్, మారుతి సుజుకి డ్రైవింగ్ స్కూల్ వారి సౌజన్యంతో వైటీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకునే యువకులు డ్రైవింగ్ శిక్షణతో పాటు మీకు తెలిసిన వారిని సంప్రదించి ఉద్యోగ అవకాశాల కోసం వివరాలు సేకరించి ప్రైవేట్ సంస్థలో నైనా ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ తీసుకుంటున్న యువకులు తన వ్యక్తిగత జాగ్రత్తలతో పాటు ప్రజలు జాగ్రత్తలు కూడా పాటించాలని, ముఖ్యంగా డ్రైవింగ్ చేసేటప్పుడు సిగ్నల్ సింబల్స్, క్రాసింగ్, చాలా స్పీడ్ గా డ్రైవింగ్ చేయడం వంటివి చేయకూడదని, 18 రోజులు పాటు అందించే శిక్షణను బాగా నేర్చుకోవాలని, ఈ శిక్షణ పూర్తయిన తర్వాత ప్రత్యేకంగా ఒక టెస్టు పరీక్ష నిర్వహిస్తామని, ఈ టెస్ట్ పరీక్షలో పాస్ అయిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ లు అందించడం జరుగుతుందని, ఆ తర్వాత హెవీ లైసెన్స్ సంబంధించిన శిక్షణ కూడా అందించి జెన్ కో, ఐటిసి, నవభారత్ వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్నా యువకులు మీ గ్రామాలలోని నిరుద్యోగ యువకులకు కూడా ఈ యొక్క సమాచారాన్ని అందించి వారు కూడా డ్రైవింగ్ శిక్షణలు తీసుకొని జీవనోపాధి పెంపొందించుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, మారుతి సుజుకి డ్రైవింగ్ స్కూల్ శిక్షకురాలు మల్లేశ్వరి, సిబ్బంది సమ్మయ్య, వినీత యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్టడీ టూర్ తో విజ్ఞానం, మేధాశక్తి

**సీనియర్ అధ్యాపకురాలు లైజన్ ఆఫీసర్ విజయలక్ష్మి**

**భద్రాచలం, ఆగష్టు 13 (అక్షరం న్యూస్)**

జేవిఆర్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ టూర్ నిర్వహించడం వలన చదువుతోపాటు విజ్ఞానాన్ని, మేధాశక్తిని పెంపొందించుకోని మనసులో అవగతం చేసుకోని పాత తరం గిరిజన సంస్కృతిని తెలుసుకునే అవకాశం కలుగుతుందని కళాశాల సీనియర్ అధ్యాపకురాలు లైజన్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయం ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం సందర్శించి గిరిజన కళాఖండాల వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి జేవిఆర్ ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఫీల్డ్ ట్రిప్ లో భాగముగా చారిత్రాకమైన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానాన్ని సం[illegible] గిరిజన మ్యూజియంను సందర్శించి గిరిజన మ్యూజియంలో పాత తరంకు సంబంధించిన కళాఖండాలు, ఆచార వ్యవహారాలు సాంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు గురించి విద్యార్థులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. వివిధ జిల్లాల నుండి స్వయం ప్రతిపత్తి డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు యువ టూరిజం క్లబ్ అర్థశాస్త్రం చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఈ విహారయాత్ర ద్వారా విద్యార్థులు ఎన్నో విషయాలు చాలా వరకు తెలుసుకున్నారని, అనంతరం ఐటీడీఏ కార్యాలయంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మను కలవడం జరిగిందని, మణెమ్మ విద్యార్థినీ విద్యార్థులకు కొన్ని సూచనలు ఇస్తూ చదువుతోపాటు క్రీడలలో కూడా పాల్గొని అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే విధంగా సాధన చేయాలని, క్రీడలతో పాటు భవిష్యత్తులో స్థిరపడడానికి ఒక గోల్ ఏర్పాటు చేసుకొని ఇప్పటి నుండే ప్రణాళికలు రూపొందించుకొవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్రం అధ్యాపకురాలు సుభాషిణి, మ్యూజియం నిర్వాహకులు మాధవి 40 మంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర సేవ కేంద్రం ఏర్పాటు




**మద్నూర్/ఆగస్టు 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం మద్నూర్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో మండల మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన వివిధ శాఖల మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఎలాంటి విపత్తును అయిన ఎదుర్కోవడానికి సంబంధిత శాఖల అధికారులు సిద్ధం కావాలని అన్నారు. ప్రజలు భారీ వర్షంలో వాగులు దాటడం, విద్యుత్ స్తంభాలను తాకడం, చెట్ల కింద ఉండటం చేయరాదు అన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావొద్దు అన్నారు. భారీ వర్షంలో అత్యవసర పరిస్థితినీ ప్రజలు ఎదుర్కొంటే వారి కోసం మండల తహసీల్దార్ కార్యాలయం లో హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు. హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ : 08464 293099ఈ సమీక్ష సమావేశంలో మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఎంపీడీఓ రాణి, ఏ. ఓ. రాజు , మండల ఇరిగేషన్, విద్యుత్, ఎస్. ఐ. విజయ్, మండల విద్యా అధికారి రాములు నాయక్, తదితర ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 48వ డివిజన్ టీచర్స్ కాలనీలో మురుగు నీటి సమస్యలు

### పక్కా కాంక్రీటు డ్రైన్లు నిర్మించాలని నివాసుల డిమాండ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ, పద్మావతి కాలనీ, జర్నలిస్టు కాలనీ ప్రాంతాల్లో వర్షాకాలం మొదలైనప్పటి నుంచి మురుగు నీరు, వర్షపు నీటి నిల్వలు స్థానికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. సమస్య పరిష్కారానికి పక్కా కాంక్రీటు డ్రైన్లు నిర్మించాలంటూ కాలనీ నివాసులు మున్సిపల్ కమిషనర్‌కి వినతి పత్రం అందజేశారు.ప్రతిరోజూ ఇబ్బందులునివాసులు తెలిపిన వివరాల ప్రకారం, మురుగు కాలువలు సరిగా లేకపోవడంతో వర్షపు నీరు గృహాల్లోకి, వీధుల్లోకి చేరుతుంది. దీని వల్ల రోడ్లు పాదై ప్రయాణానికి కూడా అనుకూలంగా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు.త్వరిత చర్యలపై విజ్ఞప్తిసమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వెంటనే పక్కా డ్రైన్లు ఏర్పాటు చేయాలని, పనులు ఆలస్యం చేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# గుంటూరు పల్లిలో అభివృద్ధి పనులు ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పాలకుర్తి మండలంలోని గుంటూరుపల్లె గ్రామంలో పంచాయతీ రాజు ఇంజినీరింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన మరియు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు మరింత సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో పలు పనులు ప్రారంభమయ్యాయి. వీటిలో ఖనిజ మౌలిక సదుపాయాల నిధులతో రూ.73 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులుసమగ్ర గ్రామీణ రహదారి నిధులతో ఎస్సీ కాలనీలో రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలుగ్రామీణ ఉపాధి హామీ పథక నిధులతో రూ.25 లక్షల వ్యయంతో గ్రామ రహదారి నిర్మాణంఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రహదారుల నిర్మాణం, మౌలిక వసతుల విస్తరణ, శుద్ధి నీరు, విద్యుత్, పారిశుద్ధ్య సదుపాయాల కల్పనలో మరింత వేగంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల నుండి వచ్చిన అభ్యర్థనలు, అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేపడతామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుదాం

## బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

**హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 13(అక్షరం న్యూస్)**

ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుదాం అని బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.హుస్నాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్వర్యంలో తిరంగా ర్యాలీ దేశ భక్తి నినాదాలతో మారుమోగుతూ, ఉత్సాహంగా నిర్వహించారు. ర్యాలీ మార్గ మధ్యలో జాతిపిత మహాత్మాగాంధీ, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ హాజరై, మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదులను మట్టి కరిపించరని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారని, శత్రు దేశానికి వణుకు పుట్టించారని, ఈ విజయం యావత్ దేశ ప్రజలందరిని కోనియాడారు. ఒక్క వైపు మన సైనికులను ప్రపంచ స్థాయి నాయకులు ,దేశ ప్రజల మన్ననలు పొందుతుంటే, మరో వైపు దేశ విచ్చిన్న శక్తులు,మన సైనికుల ధైర్య సాహసాలను అవమానపరిచే విధంగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ వారి ఇంటి పైనా జాతీయ జెండాను ఎగరవేసి, దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధృడమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోల్లపెల్లి వీరాచారి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బొల్లి శ్రీనివాస్, జంగపల్లి శ్రీనివాస్, ఆశాడపు శ్రీనివాస్,నారోజు నరేష్, మౌటే అయిలయ్య, చిరం రాజయ్య, రాకేష్ రెడ్డి, లకవాత్ శారద, రైనా నాయక్, అనిల్ నాయక్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, నెరేళ్ల రమేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# డోంగ్లి మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎ ఏకగ్రీవంగా ఎన్నిక




**మద్నూర్ /ఆగస్టు 13 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండల ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల సీనియర్ రిపోర్టర్ డి. మనోహర్ తెలిపారు.బుధవారం రోజున మండల రిపోటర్లు సమావేశం అయ్యి అందరి యొక్క అభిప్రాయాలను తీస్కొని ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేశారు. మండల కమిటీ ఈ విధంగా ఉన్నది. మండల అధ్యక్షునిగా డి. మారుతి రావు (ఆంధ్రప్రభ - రిపోర్టర్ ) ఏకగ్రీవంగా ఎన్నిక , ఉపాధ్యక్షులు బషీర్, జనరల్ సెక్రటరీగా మనోహర్, సెక్రటరీగా బస్వారాజ్, ట్రెజరీగా లక్ష్మణ్, అడ్వైజర్ కిరణ్, సభ్యులుగా నామేవార్ చంద్రకాంత్, జె. మాధవ్, డి. రాజు ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు మారుతి రావ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఇతర విషయాలను పత్రిక రిపోటర్లు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి సమాచారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. రిపోటర్ల యొక్క సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కాంతారావు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకోవెల్లి వారికి అర్హులైన పత్రిక విలేకర్లకు ఇందిరమ్మ (డబుల్ బెడ్‌రూమ్), ఇంటి స్థలాలు, అక్రీడెషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ప్రవేటు పాఠశాలలో 50 % రాయితీ తదితర విషయాలపై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. డోంగ్లీ మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు ఉమ్మడి మండల నాయకులు, బందు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# పాత పెన్షన్ హామీ విస్మరిస్తే పోరాటమే




**పెద్దపల్లి టౌన్ ఆగష్టు 13 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పిఆర్టీ యూటీఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35, 40 సంవత్సరాలు సేవచేసి పదవి విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని అయన అన్నారు. పీఆర్టియుటిఎస్ రాష్ట్ర శాఖ రూపొందించిన సిపిఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సిపిఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు, శ్రీరాముల రాజయ్య, దొమ్మటి రాజేందర్ వేగోలపు సత్యనారాయణ, నీలం నరేందర్, శ్రీనివాస్, ప్రతాపరెడ్డి, రాజమౌళి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఆగస్టు 13:**



మండల కేంద్రంలోని జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై బీజేపీ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు జాతీయ పతాకాలను చేతబూని బుధవారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని బీజేపీ రాష్ట్ర నాయకుడు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ప్రారంభించి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు త ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్. కల్పగూరి ప్రభాకర్, కట్ల సదానందం, వల్లాల ఉపేందర్, యామంకి కొంరెల్లి, తిరుమల్ ప్రసాద్, దామోదర్ రెడ్డి, ద్యావర రాజు, మల్కపురం శ్రీకాంత్, తుమ్మలపల్లి సోమేశ్వర్, ఉడుత రంజిత్, అఖిల్, మహేష్, బిక్షపతి, శ్రీనివాస్, ప్రవీణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ నార్కోటిక్స్ శిక్షణకు హాజరైన మేజిక్ రాజా



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మాదక ద్రవ్యాల నిరోధక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో మంగళవారం నిర్వహించిన శిక్షకులకు శిక్షణ కార్యక్రమంలో స్థానిక ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో (ఈగిల్) డైరెక్టర్ జనరల్ సందీప్ శాండిల్యా, అదనపు డీసీపీ కృష్ణ మూర్తి, ఎస్పీ సీతారాం, డీఎస్పీ సంతోష్ కుమార్, సీఐ శ్రీనివాస్, ఇంపాక్ట్ మాస్టర్ మోటివేషనల్ స్పీకర్ గంపా నాగేశ్వరరావు తదితరులు సహజ, కృత్రిమ మాదక ద్రవ్యాలలో రకాలు, వాటిని వినియోగించే విధానం, వినియోగం వల్ల కలిగే అనర్థాలు, టీనేజ్ యువత మాదక ద్రవ్యాలకు ఎలా బానిసలవుతారు? ఫెడ్లర్లుగా ఎలా మారుతారు? ఎలా రవాణా చేస్తారు? మాదక ద్రవ్యాల వ్యసనపరులను ఎలా గుర్తించాలి? అనే అంశాల పట్ల శిక్షణనిచ్చారని రాజా తెలిపారు. ఈ శిక్షణ పొందిన వారు.. వారి ప్రాంత విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా అవగాహన కలిగించాలని సూచించారన్నారు



## భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జమ్మికుంట పట్టణ సీఐ. ఎస్ రామకృష్ణ గౌడ్.



**కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 13/అక్షరం న్యూస్:-**
మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్. రామకృష్ణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణం, మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వలన పట్టణంలోని లోతట్టు ప్రాంతమైన హౌసింగ్ బోర్డ్ కాలనీ, నాయి చెరువు పరిసర ప్రాంతాల్లో నివాసముండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మండల కేంద్రానికి ఆనుకొని ప్రవహిస్తున్న మానేరు పరివాహక ప్రాంతలు అయినా విలాసాగర్, తనుగుల, వావిలాల గ్రామాల్లో నివాసముండే ప్రజలు, మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లవద్దని ప్రజలను కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు, కుంటలు నిండి ప్రమాద స్థాయికి చేరుతాయని ప్రజలందరూ వర్షాలను దృష్టిలో పెట్టుకొని నది పరివాహక ప్రాంతాలకు, చెరువులు కుంటలు పొంగే ప్రాంతాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదని, వర్షం పడుతున్న సమయంలో రోడ్ల పైన ఉన్నటువంటి కరెంటు స్తంభాలకు, ట్రాన్స్ఫార్మర్లకు దూరంగా ఉండాలని సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ ప్రజలకు సూచించారు.

## నిండు నూరేళ్లు చల్లగా ఉండండి

### గోపా డివిజన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ మండల నాయకులు చిలివేరు సమ్మయ్య గౌడ్



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :**
–హైదరాబాద్ లోని రాధిక థియేటర్ ఎదురు రోడ్డు సాకేత్ కాప్రా లోని వోర్ల కన్వెన్షన్ లో 10 టీవీ కార్యాలయ సభ్యులు పులి రమేష్ గౌడ్– స్వరూప దంపతుల కుమార్తె శ్రీహారిక వివాహము వరుడు అఖిల్ సాయి తో జరగగా ఈ వివాహ మహెూత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట అశోక్ గౌడ్, చిలువేరు సాయి గౌడ్ లు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## వేం చారిట్రబుల్ ట్రస్టు ద్వారా డప్పులు,టీషర్టు పంపిణీ చేసిన ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్.



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి ఎస్సీ కాలనీలో వేం చారిట్రబుల్ ట్రస్టు సహకారంతో డప్పులు మరియు టిషర్టులను పంపిణీ చేసిన ధన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్ మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్ గారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంఘం అధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న,మార్కెట్ డైరెక్టర్ యాదగిరి,లింగాల సుమన్, కొండ పాపారావు,నర్ర అశోక్,కోసాని శ్రీధర్,అజీత్ రెడ్డి,శంకర్ లింగం, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు కొండేటి దీపక్, మహిపాల్ రెడ్డి,కాశబోయిన సంపత్, లింగాల ఐలయ్య,లింగాల కొమరయ్య,వెంకటయ్య,నర్సయ్య,రవీందర్ బాబు,సూరయ్య,రవి,కొమరయ్య, చిన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## డప్పులు పంపిణీ చేసిన మాజీ సర్పంచ్, సింగిల్ డైరెక్టర్ కొండ్రెడ్డి -శ్రీవాణి రవీందర్ దంపతులు.



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 13/అక్షరం న్యూస్:-**
కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న కళాకారుల సభ్యులకు కీ .శే .కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం తో డప్పులు పంపిణీ చేసిన స్థానిక మాజీ సర్పంచ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ దంపతులు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాకుబ్ రెడ్డి,ఎడ్ల రవీందర్ రెడ్డి,కొండ శ్రీను,యూత్ నాయకులు శ్రీకొండ శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి సోమా రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం

### - 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/ అక్షరం న్యూస్ :-**
ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమములో భాగంగా భారతీయ జనతా పార్టీ కేసముద్రం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర నుండి స్వామి వివేకానంద విగ్రహం వర కు 100 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమ అనంతరం మండల మండల అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ భారతీయ మువ్వన్నెల జెండా గొప్పతనం అందరికీ తెలిసేలా కేంద్ర ప్రభుత్వం'హర్ ఘర్ తిరంగా' ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిందని. జాతీయ జెండా స్ఫూర్తిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భారత జాతీయ పతాకాన్ని ప్రతి భారతీయుడి ఇంటిపై ఎగరవేసి దేశభక్తిని జాతీయ సమైక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శన వలన యువతకు విద్యార్థులకు దేశంపై భక్తి భావన కలుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు వల్లబు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
కులం,మతం,ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటే అనే భావనను ముందుకు తీసుకెళ్లాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ'హర్ ఘర్ తిరంగా'కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంట త్రివర్ణ పతాకాన్ని ఆగస్టు 15వ తేదీన ఎగురవేయాలని అన్నారు. హర్ ఘర్ తిరంగా ర్యాలీ చేపట్టడం స్వాతంత్ర దినోత్సవ ఔన్నత్యాన్ని ప్రస్ఫుటపరిచిందని అన్నారు. గడిచిన 78 ఏళ్లుగా అనేక సవాళ్ళను ఎదుర్కొంటూ భారతదేశం ఎంతో ఘనీయమైన అభివఅద్ధిని సాధించిందని ఇదే ఒరవడితో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొదిల నరసింహ రెడ్డి,జిల్లాకార్యదర్శి రామడుగు వెంకటాచారి,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వర చారి,బోనగిరి ఉపేందర్,సీనియర్ నాయకులు,గాంధీ వెంకట్ రెడ్డి లెంకలపల్లి శ్రీనివాస్, బచ్చు లక్ష్మీనారాయణ, మహమ్మద్ ఖాసిం మల్యాల రాములు, మండల నాయకులు ఎలబొయిన,కర్ణాకర్ ,చేలగోల వెంకటేష్,జాతోత్ రమేష్,సింగంశెట్టి మధుకర్, బనోత్ సంపత్,వెంకటగిరి వెంకన్న,కంచు సురేందర్, జుజ్జూరు వీరభద్ర చారి,జాటోత్ గణేష్,ఇండ్ల వెంకన్న, తడిశెట్టి కరుణాకర్, గుంజ శ్రీనివాస్ రావు,బెజ్జం సురేష్, పల్సూర్ రవీందర్ గౌడ్, బొల్లోజు వీరన్న చారి,కొడకండ్ల సంపత్ రెడ్డి,ఉపేందర్, డిగ్రీ, జూనియర్ కళాశాలల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.


# సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**మహబూబాబాద్ /కేసముద్రం ఆగస్టు 13/అక్షరం న్యూస్ :-**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ )రాష్ట్ర మహాసభలు ఈనెల20 నుంచి22 వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని గాజుల రామారంలో జరుగుతున్నాయని ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో రాష్ట్ర మహాసభ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మత తత్వ విధానాలతో దేశంలో అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. కార్మికుల పోరాడు సాధించుకున్న కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారుస్తుందని అన్నారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతును తన భూమిలో తానే కూలిగా మారే విధంగా తీసుకొచ్చిందన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. నిత్యవసర సరుకుల ధరలను రోజురోజుకు పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనేక రాయితి లీస్తూ పేద ప్రజలపై పెను భారం మోపుతుందన్నారు. ఈ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి, కేంద్రం నుంచి బిజెపి సర్కార్ ను గద్దె దించేందుకు భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మంద భాస్కర్, కాసు సాయి చరణ్, ఎస్.కె ఇమామ్, మడత నారాయణ,భూక్యా శ్రీనివాస్,దల్వాయి కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు సమ్మి గౌడ్ చిలువేరు ఆశీర్వాదం

**ఎనూతన పట్టు వస్త్రాలు బహుకరించిన సమ్మి గౌడ్**



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :-**
కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి గ్రామానికి చెందిన వివోఏ ల సంఘం మండల అధ్యక్షురాలు తీగల సునీత–శ్రీనివాస్ ల కుమార్తె మనస్విని వివాహం వరుడు ప్రశాంత్ గౌడ్ తో నర్సింహులపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరగగా ఈ వివాహ మహెూత్సవ వేడుకకు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని వధూవరులకు నూతన పట్టు వస్త్రాలు అందజేసి అక్షంతలు వేసిఆశీర్వదించారుఈ కార్యక్రమంలో వీరి వెంట కేసముద్రం మండల డీలర్ల సంఘం అధ్యక్షులు గొర్రె వెంకన్న, వివోలు మేడి లక్ష్మి చాగంటి శ్రీనివాస్ తీగల శ్రీనివాస్ మనోజ్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## భారీ వర్షాల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

### - ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పిలుపు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :**
–రానున్న 48 గంటలపాటు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో మహబూబాబాద్ నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధి,నాయకుడు,కార్యకర్తలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా లోతట్టు ప్రాంతాలు,వరద ముప్పు ఉన్న వసతి ప్రాంతాలను గుర్తించి తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలన్నారు."గతంలో ఎదుర్కొన్న పరిస్థితుల అనుభవాన్ని పాఠంగా తీసుకొని,ఈసారి మరింత వేగంగా స్పందించాలి. వర్షం, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్కనే ఉండి ఆపన్నహస్తం అందించడం మన ధర్మం" అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ అన్నారు. విపత్తు నిర్వహణ శాఖ,మున్సిపల్ శాఖ,విద్యుత్ శాఖ,పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అలాగే,ఎటువంటి అత్యవసర సహాయం కావాలన్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు నేరుగా సహాయం కోసం క్రింది నంబర్లకు ఫోన్ చేయవచ్చని చెప్పారు. డా. మురళీ నాయక్ ఎమ్మెల్యే: 8328473007,వీరభద్రం పీఏ 2 డా మురళీ నాయక్ మహబూబాబాద్ ఎమ్మెల్యే: 9032817226,నరేష్ ప్రో టు మహబూబాబాద్ ఎమ్మెల్యే:7680909020,9493118021,"ప్రజల ప్రాణ భద్రత, వారి ఆస్తుల రక్షణే ప్రథమ కర్తవ్యం. కష్టకాలంలో పార్టీ శ్రేణులు ముందుండి సేవ చేయాలి"అని ఎమ్మెల్యే డా మురళీ నాయక్ పిలుపునిచ్చారు.

## ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రావి కంటి వరప్రసాద్ కు సత్కారం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా రావికంటి వరప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్టిపిసి పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి మాత హిందూ ఐక్యవేదిక లైన్స్ క్లబ్ ఆఫ్ జ్యోతి నగర్ ప్రగతి ఆధ్వర్యంలో బుధవారం ఎన్టిపిసి చిలకలయ్య గుడిలోని శ్రీ సీతారామ ఆలయ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్గాం మండల ఎంఈఓ ఏకాంబరం మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు గాదంశెట్టి రాజు, దాచేపల్లి శ్రీనివాస్ అధ్యక్షులు రావికంటి వరప్రసాద్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పోటీకి రాకుండా తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వరప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఆర్యవైశ్య సంఘం సభ్యులు తనకు సహకారం అందిస్తూ ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారంలో తోడుగా నిలవాలని కోరారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ఒక్క నామినేషన్ మాత్రమే వేసి ఏకగ్రీవం కావడంతో సహకరించిన వారందరికీ ఎన్నికల కమిటీ ధన్యవాదాలు తెలిపింది. అలాగే త్వరలో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం నూతన కార్యవర్గాల్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రావికంటి ఈశ్వర్ రాచర్ల చంద్రశేఖర్ గౌరిశెట్టి శ్రీనివాస్ గాదంశెట్టి రమేష్ రావికంటి హరీష్ నార్ల అశోక్ తాటిపల్లి అశోక్ తోట సుధాకర్ మార్చి అధ్యక్షులు రావి కంటి అంజయ్య రావి వేణు నూక అశోక్ ఐత వీరకుమార్ రావికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ కోర్సుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**డీగ్రీ, ఇంజనీరింగ్ ముగిసిన విద్యార్థులు టాస్క్ కోర్సులలో నమోదు చేసుకోవాలి**

**టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొవాలి**

**యువతకు ఉపాధి కల్పన పై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-13 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సుల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మన జిల్లాలో డిగ్రీ ఇంజనీరింగ్ వివిధ వృత్తి కోర్సులు చదివే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించేలా వారికి అవసరమైన వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ వచ్చాయని అన్నారు.పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా చూపించడం జరుగుతుందని అన్నారు. ట్క్ కోర్సుల పట్ల డిగ్రీ ,ఇంజనీరింగ్ కళాశాలలో చదివి విద్యార్థులకు అవగాహన ఉండేలా ప్రిన్సిపల్స్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, వీటిని మనం జిల్లాలో అర్హత కల్గిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు, లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, టాస్క్ సిబ్బంది కౌసల్య, గంగ ప్రసాద్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సినిమా రంగం/ వినోద రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతి కోర్సు కు 25 వేల ఫీజు, హస్టల్ ఫీజు 20 వేలు**

**ఆసక్తిగల అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అందుతుంది**

**3 నెలల పాటు నైపుణ్య శిక్షణ, ప్రతి బ్యాచ్ లో 25 సీట్లు**

**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు -13 అక్షరం న్యూస్**




సినిమా/వినోద రంగంలో స్వల్ప కాలిక నైపుణ్య కోర్సులు అందిస్తున్నామని ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో 3 నెలల పాటు సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్, డిజిటల్ డిజైన్ %డు% సోషల్ మీడియా మేనేజ్మెంట్ కోర్సులలో నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కోర్స్ కు 10వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని అన్నారు. 3 నెలల పాటు జరిగే కోర్సు కు 25 వేల రూపాయల ఫీజు , 20 వేల రూపాయల హస్టల్ ఫీజు ఉంటుందని, హైదరాబాద్ కొండాపూర్ లోని న్యాక్ అకాడమీలో శిక్షణ ఉంటుందని అన్నారు. ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, కోర్సుపట్ల ఆసక్తి గలవారు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మొదటి అంతస్తులో రూమ్ నెంబర్ 225 లో గల జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో సంబంధిత ధృవ పత్రాలతో తమ పేర్లు నమోదు చేసుకోవాలని , కోర్సు పట్ల ఆసక్తిగల అభ్యర్థులకు ఫీజు లో కొంత భాగం కలెక్టరేట్ నిధుల నుంచి సబ్సిడీ కింద అందించడం జరుగుతుందని ఆ కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వన మహోత్సవంలో ప్రతి మహిళ భాగస్వామ్యం కావాలి.. ఎమ్మెల్యే మక్కాన్సింగ్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వన మహోత్సవంలో ప్రతి మహిళా భాగస్వాములు కావాలని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధ వారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా స్వశక్తి మహిళలతో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ మొక్కల పెంపకానికి కోట్ల రూపాయల నిధులు వెచ్చిస్తున్న నేపధ్యంలో వాటిని నాటడం , సంరక్షణా పనులను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తే అవినీతికి తావు లేకుండా ఉంటుందని అన్నారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల పేర్లపై మొక్కలు నాటి సంరక్షిస్తే పర్యావరణానికి మేలు చేసినవారవుతారని అన్నారు. స్వశక్తి మహిళలను వివిధ వ్యాపారాలలో భాగస్వాములను చేసి కోటీశ్వరులను చేయాలని తమ ప్రభుత్వం కంకణం కట్టుకొని అనేక ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలను చైతన్య పరిచి వారికి సబ్సిడీ రుణాలు ఇప్పించి ఆర్ టి సి బస్సులు , సోలార్ ప్లాంట్లు , పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించడం జరుగుతున్నదని అన్నారు. రామగుండంలోనూ త్వరలో ఈ తరహా యూనిట్లు ప్రారంభం కానున్నాయని అన్నారు. అంతర్గా%శీ%లో మహిళల ఉపాధి కోసమే రూ 2.00 కోట్ల అంచనా వ్యయంతో ఒక ఫంక్షన్ హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనపై ఆశక్తి ఉన్న స్వశక్తి మహిళలు ముందుకు రావాలని అన్నారు. రామగుండం నగరంలో అనేక అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో తప్వకాలతో కొంచెం ఇబ్బందులు ఎదురవుతే సర్దుకొని సహకరించాలని అన్నారు. సాధ్యమైన%శీ%త త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. మహిళలను తమ ప్రభుత్వం మహా లక్ష్మీగా గౌరవిస్తూ ఆర్ టి సి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నదని అన్నారు. ఒక్క గోదావరిఖని ఆర్ టి సి డిపో బస్సుల్లోనే ఏడాదిలో 3.5 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని అన్నారు. ఇందిరా నగర్ , ఇందిరమ్మ కాలనీ , పి కె రామయ్య క్యాంప్ తదితర అన్ని మురికివాడల్లో సకల వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు . భవిష్యత్తులో సప్తగిరి కాలనీ ముంపు కు గురి కాకుండా వరద కాలువ నిర్మించడం తో భవనాల నిర్మాణం పెరిగి అందమైన కాలనీగా రూపుదిద్దుకుంటున్నదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు , ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందజేయడం జరిగిందని అన్నారు . రూ 10 .00 కోట్ల అంచనా వ్యయంతో డబల్ బెడ్ రూమ్ కాలనీలో మౌళిక వసతులు కల్పించడం జరుగుతున్నదని అన్నారు.



అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ మాట్లాడుతూ వన మహోత్సవంలో భాగంగా ఈ ఏడాది రామగుండం నగర పాలక సంస్థకు 4, 80, 000 మొక్కలు నాటాలని లక్ష్యం విధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా 1, 92,000 మొక్కలు ఇంటింటికీ పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని అన్నారు . రామగుండం నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న నర్సరీ లతో పాటు యాభయ్ వేల మొక్కలు హెచ్ ఎం డి ఎ నర్సరీ ల నుండి తెప్పించడం జరిగిందని అన్నారు . గృహస్థులకు నచ్చిన మొక్కలను ఇవ్వడంతో పాటు మెప్మా ఆర్ పి లు రిజిస్టర్ లో నమోదు చేసుకొని మొక్క పెరుగుతున్న తీరును కూడా రికార్డు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి వి రామన్ , వన మహోత్సవం డి ఇ ఇ షాభాజ్ , ఎ ఇ తేజస్విని , జూనియర్ అసిస్టెంట్ సాయి , మెప్మా టి ఎం సి మౌనిక తో పాటు తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బొంతల రాజేష్ , ముస్తాఫా , ఆర్ పి లు , స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

అనంతరం మల్కాపూర్ శివారు లోని డంపింగ్ యార్డ్ లో పదిహేనవ ఆర్థిక సంఘం నిధులు రూ 83.00 లక్షల అంచనా వ్యయంతో డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్, క%శీ%పోస్ట్ షెడ్ నిర్మాణ పనులకు శిలా ఫలకం ఆవిష్కరించి రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ శంఖు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , నగర పాలక సంస్థ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ శివానంద్ , ఎగ్జిక్యూటివ్

## అర్వణపల్లి వట్టివాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆకుల రాజు**





**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :-**

సిపిఎం పార్టీ కేసముద్రం మండల కమిటీ ఆధ్వర్యంలో వట్టి వాగు సందర్శించి ఆందోళన చేయడం జరిగింది.ఈ సందర్భంగా కేసముద్రం సిపిఎం పార్టీనిర్మాణ బాధ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ అర్వణపల్లి గ్రామంలో వట్టి వాగు పై లో లెవెల్ వంతెన ఉండడం వల్ల వర్షాకాలం వరద ఉధృతి పెరిగితే కేసముద్రం గూడూరు రాకపోకలు రవాణా వ్యవస్థ ఆగిపోయి,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గతంలో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం వల్ల హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు మూడు కోట్ల రూపాయలునిధులు కేటాయించారు.కానీ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించలేదు ఈ వర్షాకాలం ఉప్పరపల్లి,అర్వణ పల్లి గ్రామాల ప్రజలు రైతులు వరదలతో పొలాలు ఇసుక మేటపెట్టి నష్టపోయి ఇబ్బందులు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు తక్షణమేఅధికారులు స్పందించి టెండర్లకు ఆహ్వానించి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని, గూడూరు కి ఏ సంవత్సరం రహదారి పై ఉప్పరపల్లి, మరియు అర్వనపల్లి రైతులు, ప్రజలతో ఆందోళన నిర్వహిస్తామని ఆకుల రాజు అన్నారు.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గోడిశాల.వెంకన్న,మండల కమిటీ సభ్యులు బొబ్బల. యాకూబ్ రెడ్డి,చాగంటి. కిషన్, మోడెం వెంకటేశ్వర్లు, కావేటి. నరసయ్య,నీరుటి. జలంధర్,తాడబోయిన.శ్రీశైల జల్లె జయరాజ్,అల్పుగొండ సావిత్ర,సోమరపు ఎల్లయ్య, జాటోత్ వెంకన్న,ఎల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్) స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలి**

**పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు-13 అక్షరం న్యూస్**

-విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్) స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని, కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని, పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారు.పిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. పాఠశాలలో ద్యూయల్ డెస్క్ ఏర్పాటు, వాల్ రైటింగ్, కిచెన్ మరమ్మత్తు ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని , అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. పైలట్ గ్రామంలో 140 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 45 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపీడీఓ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి చెల్లింపులు సకాలంలో అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేమెంట్ పడుతున్నాయి ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ రాజేశ్వర్, హెడ్ మాస్టర్ సతీష్, పెద్దపల్లి ఎంపీడీఓ వెంకటేశం, పంచాయతీ రాజ్ ఏఈ నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# మండల స్థాయి ఎఫ్ఎల్ఎన్ టిఎల్ఎం మేళ

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 13 అక్షరం న్యూస్**




ప్రాథమిక స్థయిలో విద్యార్థుల సమార్థ్యలు మెరుగు పరిచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పెద్దపల్లి మండలం లోని ప్రాథమిక ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మండల స్థాయి టిఎల్ఎం మేళా నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాధికారి డి. మాధవి అన్నారు పెద్దపలోని జిల్లా ఫరిషత్ బాలికల పాఠశాల లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీక్ అధికారి పిఎం షేక్ రాఘువాపూర్ జిల్లా ఫరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాలుకహన్మంత్ అప్పన్నపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రాఘనేడు జిల్లా ఫరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆగయ్య లు పర్యవేక్షణ చేశారు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు మనోహర్, క్రిష్ణ రెడ్డి, ఎస్తారు, వెంకటస్వామి లు జడ్జిలు గా వ్యవహారించగా మండలం లోని సిఆర్ పి లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# బానాజీపేట వాగు ఉధృతిని పరిశీలించిన జనగామ వేస్ట్ జోన్ డీసీపీ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)ఆగస్టు 13:** మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండలంలోని బాంజీపేట వాగు ఉధృతంగా ప్రవాహిస్తుంది. వాగు ఉధృతిని వెస్ట్ జోన్ జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగు ఉదృతంగా ప్రవాహిస్తున్నందున ప్రజలు వాగు దాటకుండ ఉండాలని సూచించారు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యకత గురించి వివరించారు. కార్య క్రమంలో సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, మాజీ ఎంపీటీసీలు పగిడిపల్లి కృష్ణ, రచ్చ సోమనాథ్, పంచాయతీ కార్యదర్శి అక్తర్, కారోబార్ తాటికాయల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 13/అక్షరం న్యూస్ :-**
భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి అన్నారు.బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయంలో 100 రోజుల ప్రణాళికలో బాగంగా మాదక ద్రవ్యల నిరోధక పై మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అనంతరం కేసముద్రం విలేజ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లు పరశీలించారు.అండర్ బ్రిడ్జ్, అంబేద్కర్ సెంటర్,అమరవీరుల స్థూపం వద్ద ఉన్న వరద కాలువను పరిశీలించి కార్యాలయ సిబ్బంది కి సూచనలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కమిషనర్ ప్రసన్న రాణి మాట్లాడుతూ.భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర మైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని, ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలు తలెత్తకముందే అధికారులకు ప్రజలు సమాచారాన్ని అందజేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వార్డ్ ఆఫిసర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం

**-డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు పోవాలి. -మంత్రి పొన్నం ప్రభాకర్.**



**హుస్నాబాద్/సిద్దిపేట ఆగష్టు 13(అక్షరం న్యూస్)** డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

బుధవారం మత్తు పదార్థాల వారోత్సవాలలో భాగంగా డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా హుస్నాబాద్ లో యాంటీ డ్రగ్స్ కార్యక్రమం పై యువత కు అవగాహన కల్పిస్తూ హుస్నాబాద్ పట్టణంలోని మల్లె చెట్టు చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ లో మాదకద్రవ్య వ్యతిరేక సైనికులుగా మనం తయారు కావాలని అన్నారు.మన పక్కన ఎవరైనా మాదక ద్రవ్యాలు వినియోగిస్తే 1908 కి సమాచారం ఇవ్వాలి.. అందు బాటులో ఉన్న ప్రభుత్వ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.డ్రగ్స్ క్షణకాలం సంతోషాన్ని కలిగిస్తుందేమో కానీ,జీవిత కాలాన్ని నాశనం చేస్తుంది.మత్తుకు దూరం ఉండాలని నాషాయుక్త్ భారత్ అభియాన్ కింద దేశ వ్యాప్తంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.హుస్నాబాద్ లో విద్యార్థులు తల్లిదండ్రులు ,యువత అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.ప్రపంచ దేశాలతో మన దేశం పోటీ పడాలంటే పాశ్చాత్య దేశాలను పట్టి పీడిస్తున్న మాదక ద్రవ్య రోగాన్ని మన ప్రాంతానికి రాకుండా చూడాలి.పాశ్చాత్య సంస్కృతి మాదక ద్రవ్యాలను మనం నిర్మూలించాలి.సంతోషం కోసం,స్నేహితుల కోరిక మేరకు. తాత్కాలికంగా మనం మత్తుసేవిస్తే జీవితాలు నాశనం అవుతాయి.తల్లిదండ్రుల కు,కుటుంబానికి భారమై మత్తుపదార్థాలకు అలవాటు అయితే మన జీవితాలు నాశనం అవుతాయి.తాత్కాలిక ఆనందం శాశ్వత ఆనందానికి వినాశకర ప్రారంభం అవుతుందని అన్నారు.డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు పోవాలని అన్నారు.మత్తు పదార్థాలు మాదక ద్రవ్యాలు ఎక్కడైనా వాడితే అధికారులకు 1908 కి సమాచారం ఇవ్వాలి.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ,డ్రగ్స్ రహిత జీవన శైలికి దూరంగా ఉంటానని విద్యార్థులతో ,యువత తో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ,పోలీస్ అధికారులు, ఇతర అధికారులు, విద్యార్థులు,యువకులు, రాజకీయ నేతలు తదితరులు పాల్గొన్నారు.




# కర్ణాటకలో టెకీల పని గంటల పెంపు ప్రతిపాదన.. వ్యతిరేకిస్తున్న ఉద్యోగ సంఘాలు



బెంగళూరు: ఐటీ రంగంలో పనిచేసే ఉద్యోగుల పని గంటలు పెంచే ప్రతిపాదనపై కర్ణాటక ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ఇందుకోసం కర్ణాటక షాప్స్ అండ్ కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, 1961లో కొన్ని మార్పులు చేయాల్సిఉంటుంది.ఈ ప్రతిపా దనపై ట్రేడ్ యూనియన్ల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈమేరకు కర్ణాటక స్టేట్ ఐటీ/ ఐటీ ఆధారిత సేవలు అందించే ఉద్యోగుల సంఘం (కేఐటీయూ) ప్రతినిధులు కార్మిక శాఖ మంత్రి సంతోష్‌లాడ్‌ను కలిసి తమ వ్యతిరేకతను తెలియజేశారు.ప్రతిపాదనల ప్రకారం ఐటీ/ఐటీఈఎస్/ బీపీఓ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు రోజులో 12 గంటలకు మించి పని చేసేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుంది. రోజులో గరిష్ఠంగా 14 గంటల చొప్పున పని చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రస్తుతం ఓవర్‌టైమ్‌తో కలిపి గరిష్ఠంగా 10 గంటలు మాత్రమే పని చేయించేందుకు అనుమతి ఉంది. అయితే, వరుసగా మూడు నెలల్లో ఉద్యోగి చేత 125 గంటలకు మించి అదనపు గంటలు పని చేయించుకోకూడదన్నది ఇందులోని మరో కీలక అంశం. పని గంటల పెంపునకు సంబంధించిన ప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై చర్చలు ఇంకా నడుస్తున్నాయని కార్మిక శాఖ మంత్రి 'ది హిందూ'తో పేర్కొన్నారు. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.ఈ ప్రతిపాదనను ఉద్యోగ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉద్యోగి రోజులో గరిష్ఠంగా ఎన్ని గంటలు పని చేయాలనే దానిపై కటాఫ్ అంటూ ఏదీ లేదని కేఐటీయూ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. 125 గంటల గరిష్ఠ పరిమితి వల్ల కంపెనీలు ఉద్యోగులతో తమకు కావాల్సిన రోజులు/ వారాల్లో నిర్ధిష్ట పరిమితికి లోబడి పని చేయించుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం వారంలో 48 గంటలకు మించి పని చేయించకూడదని కార్మిక చట్టాలు చెబుతున్నాయన్నారు. పని గంటల పెంపు వల్ల ఉద్యోగులు మరింత మానసిక, శారీరక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తంచేశారు. అయితే, విస్తృత స్థాయిలో సమావేశం ఏర్పాటుచేస్తామని కార్మిక శాఖ మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

# హెచ్‌డీఎస్ బ్యాంక్ లాభం ?16474 కోట్లు.. కోటక్ బ్యాంక్ లాభం 79% జంప్




ముంబయి: ప్రైవేటు రంగానికి చెందిన బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది.జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో 33.17 శాతం వృద్ధితో రూ.16,674.85 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే సమయంలో నికర లాభం రూ.12,370 కోట్లుగా ఉంది. స్టాండలోన్ పద్ధతిలో రూ.16,174 కోట్ల లాభాన్ని నమోదు చేసినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.57,816 కోట్ల నుంచి రూ.83,701 కోట్లకు పెరిగింది. ప్రొవిజన్లు రూ.2,860కోట్ల నుంచి రూ.2602 కోట్లకు తగ్గాయి. నిరర్థక ఆస్తులు 1.24 శాతం నుంచి 1.33 శాతానికి పెరిగాయి.కోటక్ 79 శాతం వృద్ధి: ప్రైవేటు రంగానికి చెందిన కోటక్ మహీంద్రా బ్యాంక్ తొలి త్రైమాసికంలో రూ.7448 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది రూ.4,150 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 79 శాతం అధికం కావడం గమనార్హం. కోటక్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలో 70 శాతం వాటాల విక్రయం నికర లాభం పెరగడానికి కారణమైంది. స్టాండలోన్ పద్ధతిన నికర లాభం రూ.3452 కోట్ల నుంచి 81 శాతం వృద్ధితో రూ.6250 కోట్లకు పెరిగినట్లు బ్యాంక్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.యెస్ బ్యాంక్ తొలి త్రైమాసికంలో స్టాండలోన్ పద్ధతిన రూ.502.43 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.342.52 కోట్లతో పోలిస్తే 47 శాతం వృద్ధి నమోదైంది. ప్రభుత్వరంగానికి చెందిన యూనియన్ బ్యాంక్ నికర లాభం 13.7 శాతం వృద్ధితో రూ.3679 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం 6.5 శాతం పెరిగి రూ.9412 కోట్లుగా ఉంది.

# బిజినెస్

## మా ఐటీ సేవలను మెరుగుపరచండి మహాప్రభో!.. కేంద్రానికి ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల వినతి




దిల్లీ: ఉద్యోగుల భవిష్య నిధి సంస్థకు చెందిన వెబ్‌సైట్లో నిత్యం సమస్యలు వెంటాడుతూనే ఉంటాయి. సాంకేతిక అవరోధాల కారణంగా నిత్యం యూజర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతూనే ఉన్నాయి.ఇదే అంశంపై తాజాగా ఈపీఎఫ్‌వో ఆఫీసర్ల అసోసియేషన్ కేంద్రానికి లేఖ రాసింది. ఈపీఎఫ్‌వో ఐటీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరింది. ఈ వ్యహారంలో కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలంటూ ఇటీవల కార్మిక శాఖకు ఓ లేఖ రాసింది.ఈపీఎఫ్ ఐటీ వ్యవస్థలో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ మ్యాన్ పవర్‌ను అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి రాసిన లేఖలో అసోసియేషన్ కోరింది. ఐటీ వ్యవస్థలో లోపాల మూలంగా ఇటు ఈపీఎఫ్ సభ్యులతో పాటు అటు ఈపీఎఫ్ సేవలపైనా తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొంది. ఇటీవల కాలంలో ఈ సమస్య మరింత తీవ్రంగా మారిందని, రోజువారీ కార్యకలాపాలు కొనసాగించడం కూడా కష్టంగా మారిందని తెలిపింది.మరీ ముఖ్యంగా ఈపీఎఫ్‌వో సేవలకు పునాదిలా భావించే అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ ఇటీవల కాలంలో తరచూ మొరాయిస్తోందని అసోసియేషన్ కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లింది. చందాదారులు క్లెయిమ్‌లను ఈ వేదికగానే తమ ప్రాంతీయ కార్యాలయాలు పరిష్కరిస్తుంటాయని, గత కొన్ని వారాలుగా ఈ అప్లికేషన్‌లో పరిస్థితి మరింత దిగజారిందని తెలిపింది. నెమ్మదిగా పనిచేయడమే కాకుండా.. ఒక్కోసారి పూర్తిగా లాగౌట్ అయిపోతూ ఉంటుందని తెలిపాయి. ఈ అప్లికేషన్ సాఫ్ట్‌వేర్‌కు సమగ్ర ప్రక్షాళన అవసరం అని ఆఫీసర్ల సంఘం అభిప్రాయపడింది. చాలాకాలంగా ఈ డిమాండ్ ఉన్నా.. ఎప్పటికప్పుడు ఈ అంశం వాయిదా పడుతోందని గుర్తుచేసింది. ఓ వైపు ఐటీ శాఖ అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఉండగా.. ఈపీఎఫ్‌వో మాత్రం ఈ విషయంలో చాలా వెనుకంజలో ఉందని పేర్కొంది.

# చెత్త సేకరణ పై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు





**•వాతావరణం లో మార్పుల కారణంగా పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి.**

**•మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**

జమ్మికుంట: రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని గర్ల్ హై స్కూల్ లో విద్యార్థులకు వాతావరణంలో వచ్చే మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, ఈ కార్యమానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు మీ తల్లిదండ్రులకు చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని, వాతావరణం లో మార్పుల కారణంగా ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి చెత్త డబ్బులు అందించామని, చెత్తను వేరు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డి. ఆర్. సి. సి. ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తడి చెత్తతో ఎరువులను తయారు చేస్తున్నామని, పొడి చెత్త అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను వేరు చేయడానికి సంఘ సభ్యులు 10 మంది ఉన్నారని, వారికి కూడా అక్కడ జీవనోపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలని ఆయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగ్ లు అందించగా, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికీ పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది ఈఈ శ్రీ కాంత్ పలువురు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై మూడు రంగుల జెండా ఎగరాలి.

**బిజెపి నాయకులు జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శీలం. శ్రీనివాస్.**



జమ్మికుంట:-జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో తిరంగా ర్యాలీ జమ్మికుంట పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జమ్మికుంట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పథకాన్ని మించిన సాధనం ఏముంటుందని అందుకే మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాల కిందట 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ కా తీరంగ్ పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తన ఇంటి మీద జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటాలని పిలిపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజ్ ఠాకూర్, గూడూరు శ్రీనివాస్, పల్లపు రవి, కైలాసకోడి గణేష్, అప్పం మధు, మురికి మహేష్, బచ్చు శివన్న, ఇటుకల స్వరూప, మూడెం రాజు, రాకేష్ ఠాకూర్, బొజ్జ శరత్, బూరుపల్లి రాము, నాగపూరి విజయ్, మేడిపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో సిఐఎస్ఎఫ్ 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : దేశవ్యాప్తంగా ఆగస్టు 2 నుంచి 15 వరకు జరుగుతున్న "హర్ ఘర్ తిరంగా %-% 2025" వేడుకల భాగంగా, రామగుండం ఆర్ఎస్టీపీఎస్ సీఐఎస్ఎఫ్ యూనిట్ ఆధ్వర్యంలో ఆగస్టు 13న సాయంత్రం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.

సాయంత్రం 5 గంటలకు సీఐఎస్ఎఫ్ ఆర్ఎస్టీపీఎస్ రామగుండం గేట్ నెం. 2 నుంచి సీనియర్ కమాండెంట్ శ్రీవారి అర్విండ్ కుమార్ నేతృత్వంలో ర్యాలీ ప్రారంభమైంది. దేశభక్తి నినాదాలు చేస్తూ, త్రివర్ణ పతాకాలతో అలంకరించిన బైకులు ప్రజల్లో దేశభక్తి సందేశాన్ని విస్తృతంగా చేరవేశాయి. ప్రతి ఇంటా జాతీయ పతాకం ఎగరేయాలని పిలుపునిచ్చారు.

150 మంది సీఐఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్న ఈ ర్యాలీ మొత్తం 15 కిలోమీటర్ల దూరం ప్రయాణించింది. మార్గమంతా స్థానిక ప్రజలు జెండాలు ఊపుతూ, హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం స్వాతంత్ర్యోత్సవ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చి, జాతీయ ఐక్యత, గర్వభావాన్నికలిగించింది.





## స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యం

**జిల్లా కేంద్రంలో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశం**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/13 ఆగస్టు / అక్షరం న్యూస్ : రానున్న స్థానిక సంస్థల బలోపేతం కోసమే రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. బుధవారం భద్రాద్రి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన, రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్ గంట వినయ్ ముఖ్య అతిధిగా జరిగిన పార్టీ ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీస్, టీపీసీసీ మెంబర్స్, గ్రంధాలయ చైర్మన్, యూత్ జిల్లా అధ్యక్షులు, మహిళా జిల్లా అధ్యక్షురాలు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, ఎస్సీ, ఎస్టీ ఓబీసీ, మైనార్టీ సెల్ జిల్లా, టౌన్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.



## కోమల్లలో పోచమ్మ బోనాల ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**చల్లగ చూడు పోచమ్మ తల్లీ..**





జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 13: మండలంలోని కోమల్ల గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా జరిగిన పోచమ్మ బోనాల ఉత్సవాలలోఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోతరాజుల నృత్యాలు, డప్పుచప్పుళ్ల మధ్య గ్రామస్థులం దరితో కలిసి బోనాలతో ఊరేగింపుగా పోచమ్మ ఆలయం వరకు వెళ్లారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పిల్లపాపలు.. పాడిపంటలను చల్లగా ఉండాలని... గ్రామస్తులందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండేటట్లు చూడు పోచమ్మ తల్లీ.. అంటూ అమ్మవారిని వేడుకున్నారు,కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాద్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి, కాంగ్రెస్ జిల్లా నాయకులు తాటికొండ వెంకటేష్ యాదవ్. మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, పెర్నె రవి, పేర బోయిన కొమురయ్య, ఆలయ పూజారి పెంట కృష్ణమూర్తి తదితరులు పాల్గొనగా, స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీంశర్మ, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ నరేష్ బందోబస్తు నిర్వహించారు

## మృత దేహం గుర్తింపు కుటుంబ సభ్యులకు అప్పగింత



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 13:

వెల్ది వాగు వరద నీటిలో మంగళవారం కొట్టుకొచ్చిన గుర్తు తెలియని వ్యక్తి మృత దేహన్ని అతని కుటుంబ సభ్యులు బుధవారం గుర్తించారు. మృతుడు హైదరాబాద్ లో ని బోలకపూర్ కు చెందిన మహమూద్ ఫరీ (48) అని తెలిసింది. మృతుని అన్నదమ్ములు మహ్మద్ షరీఫ్, లతీఫ్ మాట్లాడుతూ పరీద్ మానసిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో అప్పుడప్పుడు ఇంట్లో నుండి వెళ్లి పోయి మళ్లీ పది..పదిహేను రోజుల తర్వాత ఇంటికి వచ్చే వాడని తెలిపారు శవపంచనామా అనంతరం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహన్ని అన్నదమ్ములకు అప్పగించగా, దహన సంస్కారాలకోస%శీ% హైదరాబాద్ కు తీసుకెళ్లారు మీడియా ద్వారా విషయం తెలిసిందని, దీంతో రఘునాథపల్లి ఎస్ఐ డి.నరేషను కలిశామని మృతుడి అన్నదమ్ములు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఎస్ బి ఐ లైఫ్ భీమా చెక్కు అందజేత..



జమ్మికుంట: ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో పాలసీ తీసుకొని దురదృష్టవశాత్తు గుండెపోటుతో మరణించిన పూలాల కుమారస్వామి (జమ్మికుంట మున్సిపాలిటీ బిల్ కలెక్టర్) కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్మును మృతుని భార్య పూలల సుమలతకు మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా భీమా చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా వారు మాట్లాడుతూ పూలాల కుమారస్వామి ఎస్ బి ఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీ తీసుకున్నారు. ఈ పాలసీకి గాను మూడు సంవత్సరాల ప్రీమియం చెల్లించారు. హఠాత్తుగా గుండెపోటు రావడం తో మృతి చెందారని అతని కుటుంబానికి 10 లక్షల బీమా సొమ్ము వెంటనే అందించామని అన్నారు. అతనూ కట్టవలసిన రెండు కిస్తీలను ఎస్ బి ఐ లైఫ్ కంపెనీ చెల్లిస్తుందని, తద్వారా 25వ సంవత్సరం నాడు పాపకు మెచ్యూరిటీ అమౌంట్ అందుతుందన్నారు. భీమా చెక్కు పంపిణీలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టెరిటరీ మేనేజర్ భీమని రమేష్ బాబు, లైఫ్ మిత్రులు జడల చిరంజీవి, బోగోజు అనిల్ కుమార్, మేకల వేణుగోపాల్, మునిసిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## కుక్కల తరలింపు తీర్పు పరిశీలిస్తా

**అభ్యంతరాల నేపథ్యంలో సుప్రీం చీఫ్ జస్టిస్ వెల్లడి**



న్యూఢిల్లీ,ఆగస్ట్13అక్షరం న్యూస్ )

కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్‌ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ।రె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్ ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

- **మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం**
- **మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు**



ఇస్లామాబాద్,ఆగస్ట్13 అక్షరం న్యూస్ )

సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## శ్రీవారికి బంగారు లక్ష్మి కానుక

**బెంగళూరు భక్తుడి విరాళం**



తిరుమల,ఆగస్ట్13 అక్షరం న్యూస్ )

బెంగళూరుకు చెందిన కేఎం శ్రీనివాసమూర్తి అనే భక్తుడు బుధవారం ఉదయం తిరుమల శ్రీవారిని అలంకరించేందుకు రూ.25 లక్షల విలువైన వజ్రం, వైజయంతి పొదిగిన 148 గ్రాముల బంగారు లక్ష్మి పతకాన్ని విరాళంగా అందించారు. ఈమేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి ఆభరణాన్ని అందజేశారు. బెంగళూరుకు చెందిన కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం తితిదే శ్రీవేంకటేశ్వర అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళంగా అందజేశారు. ఈమేరకు తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరికి విరాళంగా డీడీని అందజేశారు.

# పార్లమెంట్ సమావేశాలు ఎందుకు?



న్యూఢిల్లీ,ఆగస్ట్13అక్షరం న్యూస్ )

బీహార్‌లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్‌లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్‌ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్థవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్‌పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్‌కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్‌లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్‌పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది. అయితే విపక్షాల లక్ష్యం వేరు కనక వారు

ఆ దిశగా ఆలోచన చేయలేదు. పార్లమెంటును సాగనివ్వకపోవడం వల్ల ప్రతిపక్షాలకు ప్రయోజనం లభించక పోవచ్చు. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు జవాబు ఎప్పలేకపోతే,పార్లమెంటును వాయిదా వేసివుంటే విపక్షాల వాదనకు ప్రజల్లో ఆమోదం లభిస్తుంది. ప్రభుత్వం ప్రజలకు జవాబుచెప్పుకోలేని పరిస్థితిలో పడుతుంది. ప్రతిరోజూ పార్లమెంటు ఆవరణలో ప్రతిపక్షాలు నిర్వహిస్తున్న నిరసన ప్రదర్శనలు, ఎన్నికల కమిషన్‌కు ఊరేగింపుగా వెళ్ళి అనేకమంది అరెస్టు కావడం వంటి సంఘటనలు కావాలని కోరుకున్నవే. విపక్షాలు గందరగోళానికి ప్రాధాన్యం ఇచ్చారే తప్ప సమస్య పరిష్కారం కోసం కాదన్నది ముమ్మాటికీ నిజం. మొత్తంగా పార్లమెంట్ సమావేశాలను విపక్షాలు కావాలనే దుర్వినియోగ పరిచారు. కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి చేసిన వ్యవహారం తప్ప మరోటి కాదు. ఇదే సమయాన్ని ప్రజల కోసం ఉపయోగిం చుకుని, ఆయా అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసి ఉంటే బాగుండేది. విపక్షాల తీరు కారణంగా జిఎస్టి, ధరలు,నిరుద్యోగం, అమెరికాతో సంబంధాలు వంటి అనేకానేక అంశాలు చర్చకునోచుకోకుండా పోయాయి. గత ఐదారేళ్లుగా ఇలాగే జరుగుతోంది. ఇది వాంఛనీయంకాదు. పార్లమెంట్ అన్నది ప్రజల సమస్యలను చర్చించడానికి అన్న విషయం మరచిపోతున్నారు. అధికార, విపక్షాలకు ఇదో తంతుగా మారింది. ప్రజలు ఏమయితే మనకేంటన్న ధోరణిలో ఉన్నారు. ఓట్లు వేశారా, అధికారంలో ఉన్నామా లేదా అన్న తీరుమారాలి. ప్రధాన సమస్యల విషయంలో ఇకముందు అయినా పద్దతి మారాలి.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

- **ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే**
- **విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ,ఆగస్ట్13(అక్షరం న్యూస్ )

బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

- **మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు**
- **అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు**
- **సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి**

హైదరాబాద్,ఆగస్ట్13(అక్షరం న్యూస్ )

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్దత,



అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# నానితో శేఖర్ కమ్ముల మూవీ

## టాలీవుడ్‌లో తాజా చర్చ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమా కావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ములకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టు-కుంటు-న్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం.



సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందుతున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటించగా, 2026 లేదా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే నాని - శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత్ సత్తా

## టాప్ 2లోకి రోహిత్ శర్మ

టీమ్‌ఇండియా వన్డే కెప్టెన్ రోహిత్ శర్మ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఒక స్థానం మెరుగుపర్చుకొని రెండో ప్లేస్? దక్కించుకున్నాడు. ప్రస్తుతం హిట్?మ్యాన్ 756 రేటింగ్స్?తో రెండో స్థానంలో కొనసాగడం విశేషం. యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్ తన అగ్రస్థానం పదిలం చేసుకున్నాడు. 784 రేటింగ్ పాయింట్స్?తో గిల్ టాప్?లో ఉండగా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 736 రేటింగ్స్?తో నాలుగో ప్లేస్?లో ఉన్నాడు. ఇలా టాప్ 2 ర్యాంకులు మనోళ్లవే కాగా, టాప్ 5లో ముగ్గురు టీమ్‌ఇండియా బ్యాటర్లు ఉండడం విశేషం.అయితే 2025 ఐపీఎల్ తర్వాత రోహిత్ ఇప్పటిదాకా బరిలోకి దిగలేదు. రోహిత్ ఆఖరి మ్యాచ్? ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడాడు. అప్పట్నుంచి మళ్లీ టీమ్‌ఇండియా వన్డేలు ఆడలేదు. అయినప్పటికీ హిట్ మ్యాన్ ఒక స్థానం మెరుగుపర్చుకోవడం విశేషం. ఇప్పటిదాకా ఆ స్థానంలో ఉన్న పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ ఆజమ్ రీసెంట్?గా వెస్టిండీస్?తో వన్డే సిరీస్?లో ఫెయిల్ అయ్యాడు. మూడు మ్యాచ్?ల్లో కేవలం 56 పరుగులే చేశాడు. దీంతో



బాబర్ 751 రేటింగ్స్?తో మూడో స్థానానికి పడిపోయాడు.

# కామన్వెల్త్ క్రీడలకు బిడ్- భారత ఒలింపిక్ సంఘం ఆమోదం

ఒలింపిక్ తర్వాత అత్యంత ఆదరణ ఉన్న, ఎక్కువ దేశాలు బరిలో నిలిచే కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధమవుతోంది. 2030 క్రీడలను గుజరాత్‌లో నిర్వహించేందుకు బిడ్ దాఖలు ఇప్పటికే వార్తలు వచ్చాయి. 2030 కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వడానికి భారత ఒలింపిక్ సంఘం బిడ్‌కు ఆమోదం తెలిపింది. ఆగస్టు 31 గడువుకు ముందే ప్రతిపాదనలను సమర్పించాలని ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో నిర్ణయించింది. కామన్వెల్త్ క్రీడలకు 2010లో తొలిసారి భారత్ ఆతిథ్యం ఇచ్చింది. మరోసారి నిర్వహించాలనే ఆలోచనలో ఉన్న కేంద్ర ప్రభుత్వం, 2030లో జరిగే పోటీల కోసం ముమ్మర కసరత్తు చేస్తోంది. 2036 ఒలింపిక్ క్రీడల నిర్వహణకు ఆసక్తి కనబరుస్తున్న కేంద్రం, వాటిని కూడా గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనే నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతకుముందే కామన్‌వెల్త్ క్రీడల సమర్థ నిర్వహణ ద్వారా దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పాలని యత్నిస్తోందని నిపుణులు అంటున్నారు.




# మాజీ క్రికెటర్ రైనాకు ఈడీ సమన్లు


## ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ స్కామ్ లో ఆరోపణలు

టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనాకు షాక్ తగిలింది. బెట్టింగ్ ప్రమోషన్లకు సంబంధించి ఈడీ నుంచి అతనికి సమన్లు అందాయి. బుధవారం ఆఫీస్ కు హాజరు కావాలని అందులో పేర్కొన్నట్లు సమాచారం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది నుంచి వేల కోట్ల రూపాయలను దోచుకుని, మనీ లాండరింగ్ కు పాల్పడినట్లుగా ఈ బెట్టింగ్ యాప్ నిర్వాహకులపై ఆరోపణలు ఉన్నాయి. నిజానికి భారత ప్రభుత్వం ఈ బెట్టింగ్ యాప్ లను ఎప్పటి నుంచో నిషేధించింది. అయితే పలు మార్గాల ద్వారా ఈ యాప్ లు వినియోగ దారులకు అందుబాటులో ఉన్నాయి. ఇక ఈ బెట్టింగ్ యాప్ లకు ప్రమోషన్ కల్పించిన విషయమై ఇప్పటికే రానా దగ్గుబాటికి తాజాగా ప్రశ్నించారు. అంతకుముందు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవర కొండ, లక్ష్మీ మంచు తదితరులకు సమన్లు పంపినట్లు తెలుస్తోంది. సరోగేట్ యాడ్ల ద్వారా ఈ బెట్టింగ్ యాప్ లను ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. బెట్టింగ్ దందా దేశవ్యాప్తంగా వేళ్లునూకోవడం పలువురిని విస్మయానికి గురి చేస్తోంది. ఈ ఏడాది తొలి మూడు నెలలలోనే ఆన్ లైన్ బెట్టింగ్ వెబ్ సైట్లలో 1.6



బిలియన్ విసిట్లు నమోదు కావడం విశేషం. ఇండియాలో ఆన్ లైన్ బెట్టింగ్ మార్కెట్ విలువ వంద మిలియన్ డాలర్లకు పైబడి ఉంటుందని ఈడీ అధికారులు భావిస్తున్నారు. ఇక ప్రతి ఏటా పన్నుల ఎగవేసి, 27వేల కోట్లకుపైగా మనీ లాండరింగ్ కు పాల్పడినట్లు పేర్కొంటున్నారు. బెట్టింగ్ యాప్ దందాపై మంగళవారం దేశంలోని 15 చోట్ల ఏకకాలంలో దాడులు జరిగాయి. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, జైపూర్, మధురై, సూరత్ తదితర ప్రదేశాల్లో ఈ దాడులు జరిగాయి. పరి మ్యాచ్ అనే బెట్టింగ్ యాప్ దందాకు సంబంధించి ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. ప్రివేన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద ఈ విచారణ చేస్తున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ బెట్టింగ్ దందాలో కోట్లాది మంది భారతీయులు చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు పరోక్షంగా 22 కోట్ల మందికిపైగా ఈ బెట్టింగ్ రాకెట్ ప్రభావానికి గురయ్యారని, 11 కోట్ల మంది రెగ్యులర్ గా బెట్టింగ్ యాప్ లో విసిట్స్ చేస్తున్నట్లు పలు విధాలుగా సేకరించిన సర్వేల్లో నమోదైనట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ, బెట్టింగ్ దందా వల్ల ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ప్రజలకు చైతన్య పరిచేందుకు సోషల్ మీడియాలో వివిధ రకాల క్యాంపెయిన్ల కూడా నడుస్తున్నాయి. ఇక బెట్టింగ్ దందా ద్వారా సంపాదించిన సొమ్మును హవాలా మార్గంలో విదేశాలకు వెళు తున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల వివిధ అకౌంట్లకు తరలించి, నగదు రూపంలో ఉప సంహరణ జరుగుతున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

# జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

# బుచ్చి బాబు టోర్నమెంట్‌కు కెప్టెన్‌గా ఆయుష్ మాత్రే

ఇంగ్లాండ్‌లో టీమిండియాను అద్భుతమైన విజయానికి నడిపించిన అండర్-19 జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేకు మరో కీలక బాధ్యత అప్పగించారు. కొత్త జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. ఈ జట్టులో చాలా మంది స్టార్ ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు తరపున టెస్ట్ మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ జట్టులో చోటు సంపాదించాడు. ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో ఇంగ్లాండ్‌లో జట్టు చాలా బాగా రాణించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఈ 18 ఏళ్ల ఆటగాడిని ఆస్ట్రేలియా పర్యటనకు కూడా కెప్టెన్‌గా నియమించారు. ఇప్పుడు ఆయుష్‌కు మరో జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. వచ్చే నెలలో ప్రారంభమయ్యే బుచ్చిబాబు టోర్నమెంట్‌లో అండర్-19 జట్టు కెప్టెన్, ఓపెనర్ ఆయుష్ మాత్రే ముంబై జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. భారత జట్టు మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ సర్ఫరాజ్ ఖాన్ కూడా ఈ 17 మంది సభ్యుల ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు. దీంతో పాటు, అతని సోదరుడు ముషీర్ ఖాన్ కూడా జట్టులో చోటు సంపాదించాడు. ముంబై తరపున 8 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన సువేద్ పార్కర్‌ను జట్టుకు వైస్ కెప్టెన్‌గా నియమించారు. బుచ్చి బాబు టోర్నమెంట్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 9 వరకు చెన్నైలో జరుగుతుంది. ఆగస్టు 18న తమిళనాడు డిస్ట్రిక్ట్స్ ఎలెవన్‌తో ఆడటం ద్వారా ముంబై తన ప్రచారాన్ని ప్రారంభిస్తుంది.

# జహీర్ ఖాన్‌పై వేటుకు లక్నో సూపర్ జెయింట్స్ సిద్ధం!

## భారీ మార్పులు చేయనున్న యాజమాన్యం

ఐపీఎల్ 2026 వేలానికి ముందు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులో భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్.. కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండా ఇంటిదారి పట్టడంపై టీమ్ ఓనర్ సంజీవ్ గోయెంకా ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే అతను జట్టు సపోర్ట్ స్టాఫ్‌ను మార్చాలని టీమ్ మేనేజ్‌మెంట్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది.లక్నో సూపర్ జెయింట్స్ హెడ్ కోచ్ జస్టిన్ లాంగర్‌తో పాటు టీమ్ కన్సల్టెన్సీ జహీర్ ఖాన్‌పై వేటు వేసేందుకు ఆ జట్టు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే బౌలింగ్ కోచ్‌గా భరత్ అరుణ్‌ను లక్నో నియమించుకుంది. జహీర్ ఖాన్ స్థానంలో కొత్త కన్సల్టెంట్ కోసం అన్వేషణ మొదలు పెట్టినట్లు జట్టు వర్గాలు పేర్కొన్నాయి.ఐపీఎల్ 2022 సీజన్‌లో లీగ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన లక్నో సూపర్ జెయింట్స్..ఇప్పటి వరకు 4 సీజన్లు ఆడింది. ఇందులో రెండు సార్లు ప్లే ఆఫ్స్ చేరింది. ఈ రెండు సార్లు టీమ్ మెంటార్‌గా గౌతం గంభీర్ ఉన్నాడు. ముందు గంభీర్.. ఆ తర్వాత కేఎల్ రాహుల్ జట్టును వదిలేసారు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రిషభ్ పంత్‌ను రూ. 27 కోట్ల రికార్డ్ ధరకు లక్నో కొనుగోలు చేసింది. కానీ అతను మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. ఆఖరి మ్యాచ్‌లో సెంచరీ సాధించాడు. గంభీర్ తర్వాత లక్నో కన్సల్టెంట్‌గా జహీర్ ఖాన్ బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణలో జట్టు ప్లే ఆఫ్స్‌కు చేరలేకపోయింది. మరోవైపు సంజీవ్ గోయెంకా లక్నో ఫ్రాంచైజీ సామ్రాజ్యాన్ని విస్తరించాడు. సౌతాఫ్రికా 20 లీగ్, హండ్రెడ్ లీగ్‌తో పాటు ఫుట్‌బాల్ లీగ్స్‌లో గోయెంకా గ్రూప్ పెట్టుబడులు పెట్టింది. దాంతో ఈ మూడు క్రికెట్ జట్లను చూసుకునేందుకు ఒకే కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని గోయెంకా నిర్ణయించుకున్నారు. దాంతోనే జహీర్ ఖాన్‌కు ఉద్వాసన పలికి కొత్త కన్సల్టెంట్ కోసం అన్వేషణ ప్రారంభించారు. జహీర్ ఖాన్‌పై వేటు వేయడాన్ని ఆ జట్టు వర్గాలు ధ్రువీకరించాయి. సంజీవ్ గోయెంకా డబ్బులు బాగా ఖర్చు పెట్టినా.. తక్షణ ఫలితాలను ఆశిస్తాడు. ఈ క్రమంలోనే కేఎల్ రాహుల్.. గోయెంకా నుంచి ఇబ్బందులు ఎదుర్కొని జట్టును వీడాడు. హెడ్ కోచ్‌తో పాటు జహీర్ ఖాన్ స్థానంలో ఎవర్నీ తీసుకుంటాడా? అనేది చర్చనీయాంశంగా మారింది.



# పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబై సంస్థ కేసు

**రాజాసాబ్ విడుదలపై ప్రభావం**




టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టెన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్ పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.

# కూలీని ముందే చూసే అదృష్టం కలిగింది

**అన్ని విభాగాల్లో కూలీ నంబర్ వన్ అని ఉదయనిధి కితాబు**



రజనీకాంత్ 'కూలీ' కోసం తలైవా అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. గురువారం నుంచి ఈ చిత్రం థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్-టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు- ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు- నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

# కూలీ, వార్-2 లకు పోటీగా ధూమకేతు






**బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ**

ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూలీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీ సినిమానా మా సినిమానా అన్నట్లుగా పోటీ- పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేం చేస్తాం అంటోంది ఓ బెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ- పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరాదిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమాలకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవుతుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్ ఏర్పడింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు- అమ్ముడవగా, వార్2కి కేవలం 6 వేల టికెట్లు- మాత్రమే తెగాయన్నది మార్కెట్ వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెంగాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏ బెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈ సంఖ్య మరింత పెరిగే ఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు .. ఈ మధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్పటికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్త్ -టైమ్ జోడీ కడుతుండటంతో బెంగాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈ సినిమా బెంగాల్‌లో బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. దీంతో ఈ జంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈ హిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.




# నేడు థియేటర్లలోకి కూలీ రాక

**తలైవా వల్లనే దీనికి క్రేజ్ వచ్చిందన్న లోకేశ్**

ఎప్పుడూ తన సినిమా సంగతులను పంచుకునే లోకేశ్ కనగరాజ్ వాటి విడుదలకు ముందు కచ్చితంగా పోస్ట్ పెడుతుంటారు. దీంతో 'కూలీ' విడుదలకు ముందు ఆయన పెట్టే పోస్ట్‌పై కొన్ని రోజులుగా అందరిలో ఆసక్తి నెలకొంది. ఆయన దర్శకత్వంలో రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కూలీ'. నాగార్జున, ఆమిర్‌ఖాన్, సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆయన ఈ సినిమాను ఉద్దేశిస్తూ రజనీకాంత్‌కు థాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టారు. ఆయన వల్లే ఈ సినిమాపై ప్రేక్షకులు ఇంత ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. నా సినీ ప్రయాణంలో 'కూలీ'కి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి, దీనిపై ఇంత మంది ప్రేమ చూపించడానికి కారణం తలైవానే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటా. 'కూలీ' చిత్రీకరణలో ఎన్నో మధురక్షణాలు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ నా మనసులో దాచుకుంటాను' అని తెలిపారు. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి మరో రెండు రోజుల్లో 50ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మందిలో స్ఫూర్తినింపుతున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. అపూర్వ రాగంగల్'తో రజనీకాంత్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. 1975 ఆగస్టు 15న ఈ సినిమా విడుదలైంది. మరో రెండు రోజుల్లో దీనికి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తలైవాకు కంగ్రాట్స్ చెబుతూ సినీ ప్రముఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. నటుడిగా నేను మొదటి సినిమా మీతోనే చేశా. నా గురువులలో మీరూ ఒకరు. ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నందుకు ధన్యవాదాలు. మీరు మరిన్ని సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాను అని హృతిక్ రోషన్ అన్నారు. ఒక మనిషి.. ఒక కిరీటం.. 50 సంవత్సరాలు. ఈ గోల్డెన్ జూబ్లీని 'కూలీ'తో సెలబ్రేట్ చేసుకుందాం సంగీత దర్శకుడు అనిరుధ్ అన్నారు.




# టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం

**పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్**

టాపార్డర్ వైఫల్యం వల్లే వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం ఎదుర్కొన్నామని పాకిస్థాన్ వన్డే కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ అన్నాడు. ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోవడం తమ విజయవకాశాలను దెబ్బతీసిందని చెప్పాడు. వెస్టిండీస్ బ్యాటర్ షై హెూప్ పవర్ హిట్టింగ్ తమను కోలుకోలేకుండా చేసిందన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో వెస్టిండీస్ 202 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో 34 ఏళ్ల తర్వాత పాకిస్థాన్‌పై మూడు వన్డేల సిరీస్‌ను వెస్టిండీస్ 2-1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 294 పరుగులు చేసింది. షైహెూప్(94 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్స్‌లతో 120) సెంచరీతో రాణించాడు. పాకిస్థాన్ బౌలర్లలో నసీమ్ షా(2/72), అబ్రర్ అహ్మద్(2/34) రెండేసి వికెట్లు తీయగా.. సయీమ్ అయుబ్, మహమ్మద్ నవాజ్ చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం పాకిస్థాన్ 29.2 ఓవర్లలో 92 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. సల్మాన్ అఘా(30), మహమ్మద్ నవాజ్(23 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. పాకిస్థాన్ జట్టులో మొత్తం ఐదుగురు బ్యాటర్లు.. సయీమ్ అయుబ్(0), అబ్దుల్లా షఫీక్(0), మహమ్మద్ రిజ్వాన్(0), హసన్ అలీ(0), అబ్రర్ అహ్మద్(0) డకట్‌గా వెనుదిరిగారు. బాబర్ ఆజామ్(9)కూడా నిరాశపర్చాడు. వెస్టిండీస్ బౌలర్లలో జైడెన్ సీల్స్(6/18) ఆరు వికెట్లతో పాక్ పతనాన్ని శాసించాడు. గుడకేష్ మోతీ(2/37) రెండు వికెట్లు తీయగా.. రోస్టన్ ఛేజ్ ఓ వికెట్ పడగొట్టాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన బాబర్ ఆజామ్.. బ్యాటింగ్ వైఫల్యం కొంపముంచిందన్నాడు. 'ఈ పిచ్‌పై వరుసగా ఇది మూడో మ్యాచ్. ఈ విషయం మాకు తెలుసు. ఈ మ్యాచ్‌లో మేం 40 ఓవర్ల పాటు బాగా ఆడాం. వెస్టిండీస్‌ను 220 పరుగులకు కట్టడి చేయగలమని భావించాం. మా బ్యాటింగ్ మెరుగ్గా ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేది. ఈ గెలుపు క్రెడిట్ షై హెూప్‌దే. మా వ్యూహాలను సరిగ్గానే అమలు చేశాం. కొన్ని ఎడ్జ్‌లు మాకు కలిసి రాలేదు. కానీ షై హెూప్ పవర్ హిట్టింగ్ మాత్రం అసాధారణం. మాకు ఐదుగురు బౌలర్లు లేరని మీరు విమర్శించవచ్చు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609